
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
సిద్దిపేట 5
గురువారం 3 జూలై 2025



వదినపై మరిది అత్యాచారం
● బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు
6

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి
6

పోలీస్ వాహనాల టైర్లు, బ్యాటరీల వేలం
8

సహాయక చర్యలను పరిశీలించిన జగ్గారెడ్డి

● మీనాక్షి నటరాజన్, మహేశ్‌గౌడ్, దామోదర్ రాజనర్సింహతో కలిసి సిగాచి పరిశ్రమ సందర్శన



ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహతో కలిసి సహాయక చర్యలను పరిశీలిస్తున్న జగ్గారెడ్డి

పటాన్‌చెరు రూరల్, ఆంధ్రజ్యోతి, జూలై 2: పటాన్‌చెరు మండలం పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన అగ్నిప్రమాదం తనను తీవ్రంగా కలిచివేసిందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రి దామోదర్ రాజనర్సింహతో కలిసి సిగాచి పరిశ్రమలో చేపడుతున్న సహాయక చర్యలను ఆయన పరిశీలించారు.



రుచికరమైన భోజనం అందించాలి

● కలెక్టర్ హైమావతి
● మిట్టపల్లి సాంఘిక సంక్షేమ పాఠశాల తనిఖీ
● సిబ్బంది తీరుపై అసహనం



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్

సిద్దిపేట అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం గురుకులాల్లో చదువుకునే ప్రతి ఒక్క విద్యార్థిపై ఎంతో డబ్బు ఖర్చు చేస్తుందని, వారికి నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందజేయాలని కలెక్టర్ హైమావతి తెలిపారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి శివారులో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ బుధవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంటగదిని పరిశీలించి డైలీ కామన్ మెనూ తప్పకుండా అమలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. డైలీ స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేస్తూ రోజువారీగా తీసుకుంటున్న సామగ్రిని తూకం వేసి పరిశీలించాలని చెప్పారు. మెనూ ప్రకారం నిన్న బ్రేక్‌ఫాస్ట్ పులిహోర, మధ్యాహ్నం చికెన్, సాయంత్రం టీ, టమాటా పప్పు, పప్పుచారు చేసినట్లు వంట సిబ్బంది కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థులు భోజనం చేసే సమయంలో వంట సిబ్బంది తప్ప వార్డెన్, ఇతర టీచర్లు ఎవరూ లేరని అసహనం వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. టమాటా పప్పు రుచి మెరుగుపరచాలని సూచించారు. గురుకులం ప్రిన్సిపల్ నుంచి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరూ విద్యార్థులను తమ సొంత పిల్లల్లా చూసుకోవాలని చెప్పారు. విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఆయా తరగతి గదుల్లో వెలుతురు సరిగా లేదని, వీలైనన్ని ట్యూబ్‌లైట్లు అమర్చాలని, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

సిగాచి పేలుడు ఘటన పరిశ్రమలోని కార్మికులు, సిబ్బంది జీవితాలను చిన్నాభిన్నం చేసింది. తమ వాళ్ల ఆచూకీ కోసం ఆ కుటుంబాలు పడుతున్న వేదన వర్ణించేందుకు కూడా వీలు కావడం లేదు. మూడు రోజులుగా వారంతా కన్నీళ్లు ఇంకిన స్థితిలో పరిశ్రమ వద్ద, ఆస్పత్రులు, మార్చురీ వద్ద పడిగాపులు కాస్తున్నారు. కనీసం తినాలనే ఆలోచన కూడా వారికి రావడం లేదు. ఏ క్షణంలో ఏ సమాచారం వినాల్సి వస్తోంది. తమ వాళ్లు అసలు బతికే ఉన్నారా? ఉంటే ఎక్కడా, చనిపోయిన వారిలో తమ వారెవరూ అన్న వేదన వారి కళ్లలో కనిపిస్తోంది. ఇక ఆస్పత్రుల్లో చావుబతుకుల మధ్య మృత్యువుతో పోరాడుతున్న వారి కోసం ఆప్తులు ఎదురుచూస్తున్నారు.

-పటాన్‌చెరు, రామచంద్రపురం టౌన్/ పటాన్‌చెరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి)

6



తమవారి కోసం విలపిస్తున్న కుటుంబ సభ్యులు

కన్నీళ్లు ఇంకి..



సిగాచి పరిశ్రమలో శిథిలాలను తొలగిస్తున్న దృశ్యం

తమవారి కోసం తపన.. తిరిగి వస్తారనే ఆశ



క్షతగాత్రులను పరామర్శిస్తున్న మీనాక్షి నటరాజన్, దామోదర్



శిథిలాల దిబ్బగా మారిన పరిశ్రమ

అంబులెన్స్ కూతపెట్టిందంటే బంధువుల గుండెల్లో దడ పుడుతోంది. తమ వారిది కాదులే అంటూ సరిపెట్టుకుంటూనే అంతలో ఎవరిదో ఒక్కసారి చూద్దామనుకొని దగ్గరకు వెళ్తే బూడిదతో కూడిన మూట దర్శనం ఇస్తుంది. మాటలకు అందని ఇలాంటి దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. ఇంకా పలువురు బాధితులు పరిశ్రమలో తమ వారి కోసం గేట్ల బంధువులు పడిగాపులు కాస్తున్నారు. మరికొంత మంది ఆచూకీ తెలియాల్సి ఉండటంతో అధికారులు పూర్తి సమాచారం చెప్పడం లేదని ఆగ్రహిస్తున్నారు. కొందరు మంత్రి దామోదర్ రాజనర్సిహ ఎదుట తమ వాళ్లు ఎక్కడా అంటూ ఆందోళనకు దిగారు. మరో వైపు శిథిలాలు తొలగిస్తున్న నేపథ్యంలో ఏదైనా సమాచారం దొరుకుతుందా అని ముందుకు వెళ్లబోతుంటే పోలీసులు నిర్ధాక్షణ్యంగా వెనక్కి నెట్టేస్తున్నారు. ముళ్లపొదల్లోనే కూర్చొని అంబులెన్స్ లోనికి వెళ్లగానే రోడ్డుపైకి వచ్చి గేటు వరకు నడుచుకుంటూ వెళ్లి అంబులెన్స్ లోపలి నుంచి

మిగతా 7వ పేజీలో...

తిండితిప్పలు వదిలి మూడు రోజులుగా ఎదురుచూపులు
పరిశ్రమ, ఆస్పత్రులు, మార్చురీల వద్ద పడిగాపులు
డీఎన్‌ఏతో మృతదేహాల గుర్తింపులో ఆలస్యం

ముమ్మరంగా శిథిలాల తొలగింపు



తమవారి కోసం ఎదురుచూస్తున్న బంధువులు

అగ్గి పుడితే.. బుగ్గే

పారిశ్రామికవాడలో కానరాని అగ్నిమాపక కేంద్రం



పరిశ్రమల యాజమాన్యాలు సమకూర్చిన ఫైరింజన్లు

పాశమైలారంలో 500 చిన్నా పెద్ద కంపెనీలు
రెడ్ కేటగిరికి చెందిన 65 రసాయన పరిశ్రమలు
సొంతంగా మూడు వాహనాలు సమకూర్చుకున్న యాజమాన్యాలు
ఏళ్లుగా సిబ్బందిని కేటాయించని ప్రభుత్వం

7

బడులు బలోపేతం



● జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ భాస్కర్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

కొండపాక, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతున్నా యని జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి బేతి భాస్కర్ అన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఆయన బుధవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

బడుల బలోపేతానికి తీసుకుంటున్న చర్యలు?

బస్తీబాట, బడిబాట ద్వారా డ్రాపౌట్‌లు తగ్గించడం, మన ఊరు -మనబడి ద్వారా పాఠశాలలకు మౌలిక వసతుల కల్పన, డిజిటల్ క్లాస్‌రూమ్స్, స్మార్ట్ టీవీల ద్వారా సాంకేతిక విద్య, ఉపాధ్యాయులకు ముందస్తు శిక్షణా శిబిరాలు, తదితర కార్యక్రమాలు చేపట్టాం.

బడిబాటకు స్పందన ఎలా ఉంది?

ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా చేపట్టిన ముందస్తు బడిబాటకు, ప్రభుత్వం నిర్వహించిన అధికారిక బడిబాట కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రుల భాగస్వామ్యం మెరుగ్గా కనిపించింది. ఈసారి మొదటి తరగతిలో 4,298 మంది విద్యార్థులు అడ్మిషన్ పొందారు. 3,069 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ పొందారు.

అకాడమిక్ ఇయర్‌లో చేపడుతున్న కార్యక్రమాలు?

విద్యాప్రగతి మానిటరింగ్ టూల్స్ అమలు, ఎల్‌ఈపీ (లెర్నింగ్ హెనాన్స్మెంట్ ప్రోగ్రాం) ద్వారా బేసిక్ స్కిల్స్, తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో విద్యాభ్యాసం సజావుగా సాగేలా చూడటం. గతంలో జిల్లాలో సుమారు 156 ప్రీ ప్రైమరీ కేంద్రాలు మాత్రమే ఉండేవి. 2024-25 అకాడమిక్ సంవత్సరానికి ప్రభుత్వం 125 పాఠశాలలను అదనంగా చేర్చారు. దీని ద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుంది.

ఈ సమస్యకు పరిష్కారమెన్నడో?

● అధ్వానంగా వర్గల్ తహసీల్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారి
● పెద్ద పెద్ద గుంతలు.. అదుపు తప్పితే అంతే..
● కుంటల్లోకి చేరే వరద నీరు పారేది ఈ రోడ్డు పైనుంచే..

8

సజావుగా ఎప్‌సెట్ కౌన్సెలింగ్

● 470 మంది అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

6

ఎంపీ గారూ.. అభివృద్ధిపై చొరవ చూపరూ!

● నేడు చేర్యాలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

8

ఇందిరమ్మకు అడ్డంకులు

● ఎన్నికల కోడ్ వస్తుందని అధికారుల ఒత్తిడి
● మంచిరోజులు కావంటూ ముగ్గుపోసేందుకు ఆసక్తి చూపని లబ్ధిదారులు
● జిల్లాలో మందకొడిగా ఇళ్ల నిర్మాణ పనులు

దుబ్బాక, జూలై2 (ఆంధ్రజ్యోతి): పేదల సొంతింటి కల.. కలగానే మిగిలిపోతుంది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతున్నాయి. మొదట్లో లబ్ధిదారుల ఎంపికలో అవాంతరాలు ఏర్పడ్డాయి. కొన్నిచోట్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా నిర్మాణానికి అడుగులు పడడం లేదు. గురుమౌఢ్యమిలో (మూడాలు) పంచాగ రీత్యా శుభముహూర్తాలు లేకపోవడంతో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించేందుకు లబ్ధిదారులు ససేమిరా అంటున్నారు. ఆలస్యం చేస్తే స్థానిక ఎన్నికల కోడ్ వస్తే ఇబ్బందులు ఎదురవుతాయని అధికారులు నానా తంటాలు పడుతున్నారు. లబ్ధిదారులకు మంజూరీ పత్రం అందజేసి 45 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఇళ్లను ప్రారంభించకపోవడంతో అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారు.

సగం కూడా పూర్తికాలే..

జిల్లాలో మొదటి విడతలో 2,658 ఇళ్లను మంజూరు చేశారు. పాత ఇళ్లను కూల్చేసి, కొత్తగా నిర్మించుకునేలా, సొంత స్థలంలో నిర్మించుకునేందుకు సర్వే చేపట్టి అర్హులను ఎంపిక చేశారు. అయితే చాలామందికి పెట్టుబడి పెట్టే అవకాశం లేకపోవడంతో పనులు ప్రారంభించలేదు. అధికారుల ఒత్తిడి మేరకు జిల్లా వ్యాప్తంగా 764 ఇళ్లను ప్రారంభించారు. ఇందులో నిర్మాణ దశలో 542 పునాది వరకు, ఇందులోనే 201 ఇళ్ల గోడలు మాత్రమే లేచాయి. మొదటి విడతలో మంజూరైన ఇళ్లలో సగం కూడా పనులు మొదలు పెట్టలేదు. ఇక రెండో విడతలో జిల్లాకు 8,878 ఇళ్లను మంజూరు చేశారు. బుధవారం నాటికి దుబ్బాకలో 346 ఇళ్లు మంజూరైతే 21 ఇళ్లకు మాత్రమే ముగ్గుపోశారు. సిద్దిపేట మున్సిపల్‌లో 487 ఇళ్లకు 48, గజ్వేల్ మున్సిపల్‌లో 147 ఇళ్లకు 44, చేర్యాల మున్సిపల్‌లో 35 ఇళ్లు మంజూరైతే ఒక్క ఇంటికి కూడా ముగ్గుపోయలేదు. హుస్నాబాద్ మున్సిపల్‌లో మాత్రం అత్యధిక మంది లబ్ధిదారులు ముందుకు వచ్చారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండడంతో నియోజకవర్గంలో 1438 ఇళ్లు మంజూరైతే 1111 ఇళ్లకు ముగ్గుపోశారు. కొండా సురేఖ స్థానంలో జిల్లా కొత్త ఇన్‌చార్జి మంత్రిగా వచ్చిన వివేక్ వెంకటస్వామి గత నెల 20న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అప్పటికే మూడాలు ప్రారంభం కావడం, దీనికి తోడు పొలం పనులు మొదలవ్వడంతో పాటు అటు పంట పెట్టుబడికి, నిర్మాణానికి డబ్బు లేక ఎవరూ ముగ్గుపోసేందుకు ఆసక్తి చూపడం లేదు. ఈ నెల 10 తర్వాత మూడాలు ముగుస్తాయి. ఆ తర్వాత 25 నుంచి మంచి ముహూర్తాలు ఉన్నాయి. అయితే అప్పటి వరకు ఎన్నికల కోడ్ రాకపోతే అంతా సవ్యంగా సాగుతుంది. లేదంటే ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు వేచిచూడక తప్పదు.

'ఇందిరమ్మ'కు ఐకేపీ నుంచి రుణాలు

తొగుట, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. బుధవారం తొగుట మండలం ఎల్లారెడ్డిపేట, తొగుట గ్రామాల్లో ఆమె ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఇళ్లకు అవసరమైతే ఐకేపీ నుంచి రుణాలు అందిస్తామని ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అక్కడి నుండి తొగుట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తొగుట కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను ఆమె సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులతో కలిసి అక్కడే భోజనం చేశారు.

ఇల్లు రాలేదని దంపతుల నిరసన

8

బిక్కుబిక్కుమంటూ..

చేర్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : చేర్యాలలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన మల్లిగారి సంధ్య కుటుంబీకులు కొంతకాలంగా టార్పాలిన్ కవర్‌తో ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక గూడులో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. గతంలో ఇల్లు ఉన్నప్పటికీ శిథిలావస్థకు చేరి నేలమట్టమైంది. ఇల్లు నిర్మించుకునే ఆర్థిక స్థోమత లేక తాత్కాలికంగా టార్పాలిన్‌తో గూడు ఏర్పాటు చేసుకుని తలదాచుకుంటున్నారు. కొద్దిరోజులుగా వీస్తున్న ఈదురుగాలులు, వర్షానికి కర్రలు వాలిపోతూ నేలకూలే పరిస్థితి ఏర్పడటంతో ఆందోళన చెందుతున్నారు. ఇందిరమ్మ ఇంటికోసం దరఖాస్తు చేసుకున్న క్రమంలో కోటి ఆశలతో ఎదురు చూస్తున్నారు.



టార్పాలిన్ షీట్‌తో ఏర్పాటు చేసుకున్న గుడారం

రేపే బ్రహ్మాండమైన విడుదల
ADVANCE BOOKING OPEN



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30


SVC సంగీత 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.30,6.00,9.30
SVC శివశక్తి 70ఎంఎం - కాప్రా 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC యాదగిరి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.15,9.30
SVC ఈశ్వర్ 70 ఎ/సి - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
శ్రీసాయిరాం 70 - మల్కాజిగిరి 11.15,2.30,6.30,10.00
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,10.00
గోకుల్ 70 ఎంఎం - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30

వెంకటరమణ సప్తగిరి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30
సూపర్ 70 ఎ/సి - బాలానగర్ 11.15,2.30,6.15,9.30
తారకరామ 70 - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి 70 ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.30
శ్రీ ప్రేమ 70 - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎంఎం - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
భుజంగ 70 ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
లక్ష్మి క.మం.70 - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీకృష్ణ 70 - అమీర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సప్తగిరి సప్తగిరి - భీరతబాద్ 11.15,2.30,6.15,9.30
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70 ఎంఎం - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ 11.00,2.30,6.30,9.30
ముకుంద్ 70 - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
విజయంతి 70 ఎ/సి - నాచారం 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
అలంకార్ (ప్రసాద్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.16,6.00,9.15
మెట్రో 70 - బహదూర్‌పురా 11.00,2.00,6.00,9.00

SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
తాళ్ళూరి 70 - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15
ఆరాధన 70 - తార్నాక 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 6.30pm
లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,6.20

విజయవంతమైన 2వ వారం


సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 10.45,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

GLOBAL CINEMAS RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల


ఆరాధన 70 ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00

గాలివాన బీభత్సం

- పలుచోట్ల నేలకొరిగిన చెట్లు
- విద్యుత్ సరఫరాకు అంతరాయం
- పెచ్చులూడిన చిన్నశంకరంపేట తహసీల్దార్ ఆఫీస్ భవనం పైకప్పు


తూప్రాన్ బస్టాండ్ వద్ద పాత హైవే రోడ్డుపై నేల కూలిన భారీ వృక్షం




చెట్టు మీదపడడంతో ధ్వంసమైన బైక్, ఆటో

తూప్రాన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, ఈదురు గాలులకు తూప్రాన్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా పాత హైవే రోడ్డుపై బుధవారం ఓ భారీ వేప వృక్షం నేలకూలింది. మధ్యాహ్నం చెట్టు కూలిన సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. అయితే, అక్కడ నిలిపి ఉంచిన ఓ బైక్, ఆటోరిక్షా దెబ్బతిన్నాయి.

ఎంఈవో కార్యాలయం వద్ద..

నర్సాపూర్, జూలై 2(ఆంధ్రజ్యోతి): రాత్రి నుంచి అడపాదడపా కురుస్తున్న వర్షాలకు నర్సాపూర్ పట్టణంలోని ఎంఈవో కార్యాలయం వద్ద ఓ చెట్టు భారీ కొమ్మ విరిగిపడింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

పెచ్చులూడిన పైకప్పు

చిన్నశంకరంపేట/నిజాంపేట, జూలై 2 (ఆంధ్రజ్యోతి) :వారంరోజులుగా కురుస్తున్న వర్షానికి చిన్నశంకరంపేటలోని తహసీల్దార్ కార్యాలయం భవనం పైకప్పు పెచ్చులూడి పడ్డాయి. ఈ భవనాన్ని 2000 సంవత్సరంలో నిర్మించారు. 25 ఏళ్లు గడుస్తున్నా నూతన భవనానికి మోక్షం లేదు. సంవత్సరం క్రితం తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. బుధవారం సిబ్బంది కార్యాలయంలోకి రాగానే పెచ్చులూడి పడడంతో బయటకు పరుగులు తీశారు. ఈ విషయమై అధికారులకు నివేదిక అందిస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. అలాగే నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి పెంకుటిల్లు కూలిపోయింది.

కాలిపోయిన ఎంసీబీ స్విచ్‌లు

నారాయణఖేడ్/నాగల్‌గిద్ద, జూలై 2(ఆంధ్రజ్యోతి) : ఖేడ్ పట్టణంలో మూడురోజులుగా మోస్తారు, ముసురు వర్షం కురుస్తుంది. దీంతో మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్ లైట్లు, బట్టర్ ఫ్లై లైట్లకు సంబంధించి రాయిపల్లి రోడ్డు, బసవేశ్వర చౌక్, ఏఎస్‌నగర్ కాలనీ, ర్యాకల్ రోడ్డులో ఉన్న ఎంసీబీ స్విచ్‌లు బుధవారం తెల్లవారుజామున కాలిపోయాయి. మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు బుధవారం మున్సిపల్, విద్యుత్‌శాఖ విభాగం పర్యవేక్షకుడు అమర్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషియన్లు కొత్త ఎంసీబీ స్విచ్‌లను ఏర్పాటు చేశారు.


పెచ్చులూడిన చిన్నశంకరంపేట తహసీల్దార్ కార్యాలయ భవనం పైకప్పు


నర్సాపూర్ ఎంఈవో కార్యాలయం వద్ద విరిగిపడ్డ చెట్టుకొమ్మ

కొనసాగుతున్న ధ్రువపత్రాల పరిశీలన


నంగునూరు మండలం రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న అధికారులు

నంగునూరు, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఇంజనీరింగ్ కళాశాలల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశానికి ఎప్‌సెట్‌లో ర్యాంకులు పొందిన అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన రెండో రోజు బుధవారం కొనసాగింది. నంగునూరు మండలం రాజగోపాలపేట పాలిటెక్నిక్ కళాశాలలో 470 మంది అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించినట్లు ప్రిన్సిపాల్ గోవర్ధన్ తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రత్యేక అధికారి అభినవ్ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ జరుగుతోందని, టీజీ ఎప్‌సెట్‌లో పొందిన ర్యాంకుల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు దరఖాస్తులను పరిశీలించి లాగిన్ ఐడీ కేటాయించారు. కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది పాత్తూరి శ్రీనివాస్ రెడ్డి, సయ్యద్ షహబాజ్, విజయ్ కుమార్, రాజు, శ్రీనివాస్, రాజమౌళి, మధుబాబు, సంతోష్, నవీన, వాణి, కవిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.


ఘటనా స్థలంలో పడి ఉన్న మృతదేహాలు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి

నాగల్‌గిద్ద, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటన నాగల్‌గిద్ద పోలీసుస్టేషన్ పరిధి గంగారాం తండా సమీపంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. నాగల్‌గిద్ద ఎస్‌ఐ సాయిలు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎనక్‌పల్లి పత్తునాయక్ తండాకు చెందిన రాథోడ్ మారుతి (40), గంగారాం తండాకు చెందిన చౌహాన్ మారుతి (50)లు బైక్‌పై వెళుతుండగా గంగారాం తండా సమీపంలో రహదారిపై ప్రమాదానికి గురై మృతిచెందారు. ప్రమాదానికి కారణాలు తెలియరాలేదు. మరో వాహనం ఢీకొట్టిందా? వీరే ప్రమాదానికి గురయ్యారా? తెలియాల్సి ఉందని ఎస్‌ఐ సాయిలు వివరించారు.

జూదమాడుతున్న 10 మంది అరెస్టు

- ఒకరు పరారీ

పాపన్నపేట, జూలై 2(ఆంధ్రజ్యోతి): ఏడుపాయలలోని ప్రైవేట్ గెస్ట్‌హౌస్‌లు జూదగాళ్లకు అడ్డాగా మారాయి. మంగళవారం రాత్రి పాపన్నపేట పోలీసులు దాడులు నిర్వహించి పలువురిని అరెస్టు చేశారు. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏడుపాయల శివారులోని ప్రైవేట్ సత్రాల్లో పలువురు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. కౌడిపల్లి, హత్నూర, చిలప్‌చెడ్ మండలాలకు చెందిన 10 మందిని అదుపులోకి తీసుకోగా, ఒకరు పారిపోయారు. వారి వద్ద నుంచి రూ.74,350 నగదు, 9 సెల్ ఫోన్లు, 2కార్లు, 5బైక్‌లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గతంలో కూడా ఏడుపాయలలో జూదగాళ్లు పట్టుబడిన సందర్భాలు చాలా ఉన్నాయి. ఆధ్యాత్మిక ప్రాంతమైన ఏడుపాయల దుర్గామాత ఆలయ పరిసరాలు జూదగాళ్లకు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. ఎక్కడైనా జూదం ఆడుతున్నట్లు గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పోలీసులు సూచించారు.

వదినపై మరిది అత్యాచారం

- బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

పాపన్నపేట, జూన్ 2(ఆంధ్రజ్యోతి): వదిన వరుసయ్యే భార్య సోదరిపై కన్నేసిన ఓ వ్యక్తి అదను చూసి కాటేశాడు. జరిగిన విషయాన్ని చెప్పితే చంపుతానని బెదిరించి, అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనకు సంబంధించి పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అందించిన వివరాలిలా ఉన్నాయి.. మెదక్ చెందిన ఓ యువతికి 14 యేళ్ల క్రితం వివాహం జరుగగా, ఓ కూతురు జన్మించింది. కొన్ని కారణాల వలన 2013లో భర్తతో విడాకులు తీసుకొని, తల్లి గారింటి వద్ద ఉంటుంది. ఆమె చెల్లెలు తల్లిని, అక్కను చూడడానికి పిల్లలను తీసుకొని రెండు రోజుల క్రితం పుట్టింటికి వచ్చింది. మంగళవారం తన ఇంటికి వెళ్తానని చెప్పడంతో చెల్లెలిని అత్తగారింట దిగబెట్టేందుకు ఆమె వెళ్లింది. ఇద్దరూ ఇంటికి రాగా, తిరుగు ప్రయాణం అయ్యేందుకు సిద్ధంగా ఉన్న భార్య అక్కను ఆమె భర్త (వరుసకు మరిది) ద్విచక్రవాహనంపై వదిలి వస్తానని తీసుకెళ్లాడు. ఏడుపాయల కమాన్ వద్దకు రాగానే, అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి, ఆమెను బయపెట్టి అత్యాచారం చేశాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. దీంతో ఇంటికి వెళ్లిన తర్వాత బాధితురాలు జరిగిన విషయాన్ని తన తల్లికి చెప్పింది. వారిద్దరు కలసి పాపన్నపేటకు వచ్చి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

అగ్గి పుడితే.. బుగ్గే





రామచంద్రాపురం టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): పాశమైలారం పారిశ్రామికవాడలో అగ్గి అంటుకుంటే బుగ్గి మాత్రమే మిగులుతోంది. చిన్నా పెద్ద 500 కంపెనీలున్న పారిశ్రామిక వాడలో ప్రభుత్వం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయలేదు. అవసరమైనప్పుడు 10 కిలోమీటర్ల దూరంలో పటాన్‌చెరు నుంచి ఫైరింజన్లు రావాల్సిందే. రసాయన పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ. ప్రమాదం సంభవిస్తే మొదటి 20 నిమిషాలు అత్యంత విలువయినదిగా భావిస్తారు. కానీ, స్థానికంగా ఫైర్‌స్టేషన్ లేకపోవడంతో పాశమైలారంలో ప్రమాదాలు జరిగినప్పుడు నష్టం తీవ్రంగా ఉంటోంది. సిగాచీ పరిశ్రమలో ప్రమాదంతో మరోసారి ఫైర్‌స్టేషన్ ఆవశ్యకత తెలిసివచ్చింది.

ప్రమాదాలు నిత్యకృత్యం

పాశమైలారం పారిశ్రామికవాడలో విభిన్న ఉత్పత్తుల కంపెనీలు 500 వరకు ఉన్నాయి. రోజూ లక్ష మంది కార్మికులు,ఉద్యోగులు విధులు నిర్వర్తిస్తుంటారు. నిత్యం ఏదో పరిశ్రమలో అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉంటాయి. పెద్ద సంఘటనలు జరిగినప్పుడు మాత్రమే బయటకు తెలుస్తున్నది. అగ్నిప్రమాదాలు జరిగితే 10 కిలోమీటర్ల దూరంలోని పటాన్‌చెరు నుంచి అగ్నిమాపక వాహనం వచ్చేసరికి అరగంట సమయం పడుతుంది. ఈలోపు జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. తాజాగా సిగాచీ పరిశ్రమలో జరిగిన పేలుడు సమయంలోనూ వివిధ ప్రాంతాల నుంచి ఫైరింజన్లను రప్పించారు. పదుల సంఖ్యలో ఫైరింజన్లు గంటల తరబడి కష్టపడినా మంటలు అదుపులోకి రాలేదు. స్థానికంగా ఫైర్‌స్టేషన్ ఉంటే నష్టం తక్కువగా ఉండేదేమోనని అభిప్రాయం వ్యక్తమవుతున్నది. గతంలోనూ ఓ రసాయన పరిశ్రమలో అగ్నిప్రమాదం జరిగినప్పుడు రసాయనాలు నిల్వ చేసిన డ్రమ్ములు ఎగిరి పడ్డాయి. అగ్నిమాపక రాక ఆలస్యం కావడంతో రసాయనాలు రోడ్లపై పారి ప్రమాదకరంగా మారింది. అగ్నిమాపక వాహనం మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా సాధ్యం కాకపోవడంతో ఆస్తి నష్టం జరిగిపోయింది. ఆ కంపెనీ ఇప్పటికీ కోలుకోలేదు.

సొంతంగా వాహనాలు కొనుగోలు చేసినా..

పాశమైలారం 'ఐలా అసోసియేషన్' తరఫున వివిధ పరిశ్రమల సహకారంతో రూ.1.5 కోట్లతో సొంతంగా మూడు వాహనాలు సమకూర్చుకున్నారు. వీటిని నిర్వహించడానికి 16 మంది సిబ్బందిని నియమించారు. ప్రతీ నెల సిబ్బంది వేతనాలకు రూ.4లక్షలు, వాహనాల నిర్వహణకు మరో లక్ష రూపాయలు ఖర్చు చేస్తున్నారు. వాహనాలు ఉన్నాయి కాబట్టి నిపుణులైన ఫైర్ సిబ్బందిని నియమించాలని గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్‌ను పారిశ్రామికవేత్తలు కలిసి విన్నవించారు. పలుమార్లు మంత్రి కేటీఆర్‌ను కలిసి వివరించినా ఫలితం దక్కలేదు. 35 మంది చేయాల్సిన చోట 16 మందితోనే ప్రైవేటుగా ఫైర్ వాహనాలను నిర్వహిస్తున్నారు.



ఐలా భవనంలో బాధిత కుటుంబాలకు చెందినవారికి భోజనాలు

కన్నీళ్లు ఇంకి..

(5వ పేజీ తరువాయి)

బయటకు వచ్చే వరకు ఎదురుచూస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టిస్తోంది. పరిశ్రమ శిథిలాల కింద మరో మృతదేహం దొరికింది. పూర్తిగా కాలిముద్దగా మారిన మృతదేహాలను గుర్తు పట్టే పరిస్థితి లేకుండా పోయింది. మరో వైపు ముఖ్యుల తాకిడి ఉండటంతో ఇబ్బందులు మరింత పెరిగాయి. పోలీసుల బందోబస్తు ఏర్పాటు ముమ్మరం చేయడం బాధితుల పాలిట శాపంగా మారుతోంది.

ఐలాభవన్‌లో ..

పరిశ్రమకు దగ్గరలో ఉన్న ఐలాభవనంలో డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నారు. రక్తనమూనాలు తీసుకుంటున్నారు. పరీక్షలు పూర్తయిన తరువాత అక్కడే వేచి ఉండమంటున్నారు. మధ్యాహ్నం సాయంత్రం సమయాల్లో అధికారులు బాధిత కుటుంబసభ్యులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన బంధువులకు అధికారులు దారి ఖర్చుల నిమిత్తం రూ.10వేలు అందజేస్తున్నారు. రాత్రి బస చేయడానికి గుమ్మడిదల తహశీల్దార్ పరమేష్ ఐలాభవనంలోనే ఏర్పాట్లు చేశారు.



వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు



తప్పు మాది కాదంటే..

పాశమైలారం ఘటనలో బాధ్యతను విస్మరిస్తున్న ప్రభుత్వ విభాగాలు

- పేలుడుకు ఫ్యాక్టరీల విభాగం, పీసీబీ అధికారుల నిర్లక్ష్యమే కారణమంటున్న కార్మిక సంఘాలు
- భద్రతా సిఫారసులు యాజమాన్యానికి పంపామంటున్న ఫ్యాక్టరీల విభాగం
- తమ పాత్ర స్వల్పమే అంటున్న టీజీ పీసీబీ అధికారులు

హైదరాబాద్ సిటీ, జూలై 1 (ఆంధ్రజ్యోతి): పాశమైలారంలోని సిగాచి ఫ్యాక్టరీ పేలుడు ఘటనలో వేర్వేరు ప్రభుత్వ విభాగాలు తమ బాధ్యతను విస్మరిస్తున్నాయని కార్మికులు, కార్మిక సంఘాలు ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పారిశ్రామిక వాడల్లో పరిశ్రమలు లేదా ఫ్యాక్టరీల ఏర్పాటు, భద్రతాచర్యల పర్యవేక్షణలో ప్రభుత్వ ఫ్యాక్టరీల విభాగం, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి(పీసీబీ) పాత్ర కీలకం. అయితే.. భద్రతా ప్రోటోకాల్‌ను అమలు చేయడంలో మేనేజ్‌మెంట్ నిర్లక్ష్యాన్ని ఫ్యాక్టరీల విభాగం ఎత్తిచూపుతుండగా, సిగాచి ఫ్యాక్టరీకి అనుమతులు, భద్రతా పర్యవేక్షణతో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి తమకు సంబంధం లేదంటోంది. పీసీబీ అధికారుల, భద్రతా చర్యలను పటిష్ఠంగా అమలు చేయడంలో ఫ్యాక్టరీల విభాగం అధికారుల వైఫల్యాన్ని సిగాచి ఫ్యాక్టరీలో పేలుడు ఎత్తిచూపుతోంది. ఫ్యాక్టరీలో కార్మికుల భద్రతకు చేపట్టాల్సిన చర్యలపై సిగాచి యాజమాన్యానికి సిఫారసులు చేశామని, అయినప్పటికీ వారు తమ సిఫారసులను విస్మరించారని ఫ్యాక్టరీల విభాగం ఉన్నతాధికారి ఒకరు తాజాగా ఆరోపించారు. అయితే.. సదరు భద్రతా సిఫారసులను ఖచ్చితంగా అమలు చేసేలా ఎందుకు చర్యలు చేపట్టలేదని ఫ్యాక్టరీల విభాగం అధికారులను కార్మిక సంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

సిగాచి ఘటనను పరిశీలనకు సెంట్రల్ పీసీబీ కమిటీ..

పాశమైలారంలో జరిగిన పేలుడు ఘటన పర్యవసానాలను పరిశీలించేందుకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి కమిటీని నియమించినట్లు తెలిసింది. త్వరలో ఈ కమిటీ ఘటనాస్థలానికి వచ్చి పర్యావరణపై ప్రభావాన్ని అంచనా వేయనుంది. ఈ మేరకు సీపీసీబీ అధికారులు తెలంగాణ పీసీబీ అధికారులకు సమాచారమిచ్చినట్లు సమాచారం. అయితే, ఆ ప్రదేశంలో జరుగుతున్న రెస్క్యూ ఆపరేషన్ ముగిశాకనే టీజీపీసీబీ బృందం అక్కడికి వెళుతుందని చెప్పారు.

గతంలో పేలుడు సంభవించినా..

సిగాచి ఫ్యాక్టరీలో ఇంతకు మునుపు ఒకసారి పేలుడు సంభవించినా అటు ఫ్యాక్టరీ యాజమాన్యం, ఇటు ప్రభుత్వ విభాగాల అధికారులు సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడంతో.. తాజా ఘటన తీవ్రమైన విషాదాన్ని మిగిల్చింది. గతంలో ప్రాణనష్టం జరగకపోవడంతో ఆ ఘటన వెలుగులోకి రాలేదని సమాచారం. గుజరాత్‌కు చెందిన సిగాచి యాజమాన్యం, త్వరలో ఆందోల్ నియోజకవర్గంలోని అమీన్‌పూర్‌లో మరొక యూనిట్‌ను ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా పీసీబీ అధికారులు, ఫ్యాక్టరీల విభాగం ఉన్నతాధికారులు మేల్కొని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఫ్యాక్టరీలను మూసివేయాలని డిమాండ్ చేస్తున్నారు.



సంఘటన స్థలం వద్ద కలెక్టర్, ఎస్పీ

ముమ్మరంగా శిథిలాల తొలగింపు

రామచంద్రాపురం టౌన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): సిగాచి పరిశ్రమలో శిథిలాల తొలగింపు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్‌లు పరిశ్రమల్లో అన్ని రకాల వ్యర్థాలను తొలగించే పనిలో పడ్డారు. ఇందుకోసం సిబ్బంది రెండు షిఫ్టుల్లో పని చేస్తున్నారు. అదనపు కలెక్టర్లు మాధురి, చంద్రశేఖర్‌లు రెవిన్యూ, పంచాయతీశాఖల అధికారులతో బృందాలుగా ఏర్పాటు చేసి సహాయక పనులు చేపట్టారు. బాధిత కుటుంబసభ్యులకు భోజన,వసతి సౌకర్యాలు కల్పించారు. మృతదేహాల అప్పగింత పనులు పూర్తిచేయడానికి జిల్లా వైద్యాధికారి గాయత్రిదేవి ఆద్వర్యంలో డీఎన్ఏ పరీక్షలు రెండు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల ఇంకా పొగలు వస్తుండగా, అగ్నిమాపక సిబ్బంది పొగరాకుండా ఫోమ్ పిచికారి చేశారు.

బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది : వీహెచ్



పరిశ్రమను సందర్శించిన వీహెచ్ హనుమంతరావు

పటాన్‌చెరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : సిగాసి పరిశ్రమలో మృతి చెందిన మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వీహెచ్ హనుమంతరావు అన్నారు. ఆయన బుధవారం పరిశ్రమను సందర్శించి మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అనంతరం విలేకరులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఇంత దారుణమైన దుర్ఘటన ఎప్పుడూ చూడలేదన్నారు. బాధ్యులు ఎంతటి వారైనా చర్యలు కఠినంగా ఉండాలన్నారు. సేఫ్టీ అధికారులు విరివిగా పరిశ్రమలను తనిఖీ చేసి మిషనరీ పాతదా, కొత్తదా అని పరిశీలించడంతో పాటు, కార్మికుల రక్షణపై ఎంతవరకు చర్యలు తీసుకుంటున్నారు అనే విషయమై ఆరా తీయాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. రేవంత్ కూడా జరిగిన సంఘటనపై ఆగ్రహంగా ఉన్నారని ఆయన బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తారన్నారు.

ప్రమాదాలకు దారితీస్తున్న తనిఖీల లోపం

- హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకుడు ఈశ్వరప్రసాద్



ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో నినాదాలు చేస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

కంది, జూలై 2(ఆంధ్రజ్యోతి): పాశమైలారంలోని సిగాచి ఫ్యాక్టరీలో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదానికి నిపుణులైన సేఫ్టీ తనిఖీలు లేకపోవడమే కారణమని హెచ్ఎంఎస్ (హిందూ మజ్దూర్ సభ) రాష్ట్ర నాయకుడు ఈశ్వరప్రసాద్ ఆరోపించారు. బుధవారం కంది మండలం ఎద్దుమైలారం వద్దగల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఉద్యోగ సంఘాల నాయకులు సిగాచి మృతులకు సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఈశ్వరప్రసాద్ మాట్లాడుతూ.. 2020లో నాటి ప్రభుత్వం తీసుకొచ్చిన 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరిట ఫ్యాక్టరీల ఫైర్‌సేఫ్టీ, పొల్యూషన్ బోర్డు తనిఖీలను తొలగించిందన్నారు. థర్డ్‌పార్టీ పేరిట కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉన్న జీవోను తాము ఖండిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి పాత జీవోను రద్దు చేసి పరిశ్రమలను కాపాడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కొత్త మోడళ్లకు డిమాండ్



వినాయక విగ్రహాల తయారీకి 9నెలలపాటు శ్రమిస్తాం. గత 22ఏళ్లుగా తూప్రాన్‌లో విగ్రహాలు తయారు చేస్తున్నాం. ప్రతీ సంవత్సరం కొత్త మోడళ్లకు మంచి డిమాండ్ ఉంటుంది. భక్తుల అభిరుచులకు తగ్గట్టుగా విగ్రహాలను రూపొందిస్తాం.

-గణపతి, తయారీదారు

ముస్తాబవుతున్న గణనాథులు

● తూప్రాన్‌లో జోరుగా విగ్రహాల తయారీ



తూప్రాన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సమీపిస్తుండడంతో తూప్రాన్‌లో వినాయక విగ్రహాల తయారీ జోరుగా సాగుతోంది. సాధారణంగా పది రోజుల వినాయక నవరాత్రి ఉత్సవాలకు, తొమ్మిది నెలల ముందు నుంచే విగ్రహాలను తయారు చేస్తారు. హైదరాబాద్‌కు పరిమితమైన విగ్రహాల తయారీ ప్రస్తుతం మెదక్ జిల్లా తూప్రాన్ పరిసర ప్రాంతాల్లోనూ జరుగుతోంది. ఆగస్టు చివరిలో జరిగే వినాయక నవరాత్రి ఉత్సవాల కోసం జనవరి నుంచే విగ్రహాల తయారీ మొదలైంది.

40 మంది..

రాజస్థాన్ నుంచి తెచ్చిన ప్రత్యేక బంకమట్టి (కచ్చమట్టి)ని ఉపయోగించి కొబ్బరి పీచు, కర్రల సహాయంతో విగ్రహాలను రూపొందిస్తున్నారు. తూప్రాన్‌లో దాదాపు 40 మంది విగ్రహాల తయారీలో నిమగ్నమై ఉన్నారు. వినాయక చవితి నాటికి 500 వరకు విగ్రహాలను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటికే విగ్రహాల తయారీ పూర్తవగా, ఇప్పుడు రంగులు వేసే పనిలో ఉన్నారు. రంగులు వెలిసిపోకుండా విక్రయించే సమయంలోనే చివరి మెరుగులు దిద్దుతారు.

30 మోడల్స్‌లలో..

మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల భక్తులు తూప్రాన్ నుంచే విగ్రహాలను కొనుగోలు చేస్తుంటారు. ఈ ఏడాది సుమారు 30 కొత్త మోడల్స్‌ల్లో విగ్రహాలు తయారు చేస్తున్నారు. ఒక్కో మోడల్ మోల్డింగ్‌కు రోజుకు రూ.5వేల వరకు ఖర్చు అవుతోందని తయారీదారులు తెలిపారు. విగ్రహాల పరిమాణాన్ని బట్టి రూ.2వేల నుంచి రూ.15 వేల వరకు విక్రయిస్తామని చెప్పారు.

గీతం స్నాతకోత్సవ ముఖ్య అతిథిగా కిరణ్ కార్నిక్

- సభాధ్యక్షత వహించనున్న గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్



కిరణ్ కార్నిక్

పటాన్‌చెరు రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : నాస్కామ్ పూర్వ అధ్యక్షుడు, భారతదేశ ఐటీ, అంతరిక్ష రంగాలలో ప్రముఖుడు కిరణ్ కార్నిక్ ఈ నెల 19న జరగనున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 16వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహించే ఈ వేడుకకు గీతం అధ్యక్షుడు, విశాఖపట్నం పార్లమెంటు (లోక్ సభ) సభ్యుడు ఎం.శ్రీభరత్ సభాధ్యక్షత వహించనున్నట్టు బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. గీతం కులపతి డాక్టర్ వీరందర్ సింగ్ చౌహాన్, ఉప కులపతి ప్రొఫెసర్ ఎర్రోల్ డిసౌజా, అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్ కూడా ఈ వేడుకలో పాల్గొంటారని తెలియజేశారు.

జీఎంసీ ప్రిన్సిపాల్‌కు ఏడీఎంఈ పోస్టింగ్



డా.వాణి

సంగారెడ్డి అర్బన్, జూలై 2(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలేజీ (జీఎంసీ) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వాణికి అడిషనల్ డీఎంఈగా పోస్టింగ్ ఇస్తూ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ ఎ.నరేంద్రకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్‌లోని డీఎంఈ కార్యాలయంలో ఇప్పటికే ఖాళీగా ఉన్న అడిషనల్ డీఎంఈ పోస్టులో ఆమెను నియమించారు. రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియామకం అయ్యే వరకు ఇక్కడ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా డాక్టర్ సుధామాధురి కొనసాగనున్నారు.

నలుగురు గంజాయి విక్రేతల అరెస్టు

దుబ్బాక, జూలై2(ఆంధ్రజ్యోతి): గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. దుబ్బాక సీఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఒరిస్సా రాష్ట్రానికి చెందిన మహ్మద్ అజారుద్దీన్(26) దుబ్బాకలో నివాసం ఉంటున్నాడు. తనతోపాటు దుబ్బాకకు చెందిన పోతరాజు సింహాద్రి(22), సిద్దిపేట మండలం తోర్నాల గ్రామానికి చెందిన పల్లటి దినేష్(22), మాడ్గుల నరహరిలు స్థానిక బాలాజీ దేవాలయం వెనక గల వెంచర్‌లో గంజాయి సేవిస్తున్నారు. ఈ విషయమై సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 100గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారిని విచారించగా, ఒరిస్సాకు చెందిన గుర్తుతెలియని వ్యక్తి వద్ద కొనుగోలు చేసి విక్రయించడంతోపాటు సేవిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు వారిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపినట్టు సీఐ శ్రీనివాస్ తెలిపారు.

CHANGE OF NAME

★ I HARINI NYATHALA D/O BEGARI AMBEDKAR, H.No.5-8-124/63, N R COLONY, SANGAREDDY. I, intended my name and surname i.e **BEGARI HARINI D/o BEGARI AMBEDKAR** AJH-198599

★ NYATHALA SANJAN S/O BEGARI AMBEDKAR, H.No.5-8-124/63, N R COLONY, SANGAREDDY. I, intended my name and surname i.e **BEGARI SANJAN RAM S/o BEGARI AMBEDKAR** AJH-198599

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

న్యూస్ బాక్స్

తెలంగాణ సాంస్కృతికశాఖ సభ్యుడిగా నేర్నాల కిషోర్

హుస్నాబాద్ రూరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్ మండలం మీర్జాపూర్ గ్రామానికి చెందిన కళాకారుడు, రచయిత నేర్నాల కిషోర్‌ను తెలంగాణ సాంస్కృతిక శాఖ సభ్యుడిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. కిషోర్ నియామకం పట్ల పలువురు కళాకారులు హర్షం వ్యక్తం చేశారు.

4న ఫుట్‌బాల్ జిల్లా బాలికల ఎంపిక పోటీలు

సిద్దిపేట ఆంధ్రజ్యోతి, జూలై 2: సిద్దిపేట జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-15 జూనియర్ బాలికల జట్టు ఎంపిక పోటీలను ఈ నెల 4న నిర్వహించనున్నట్లు సిద్దిపేట ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్, ప్రధాన కార్యదర్శి అక్బర్ నవాబ్ తెలిపారు. బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ సిద్దిపేటలోని ఫుట్‌బాల్ గ్రాస్‌గ్రౌండ్‌లో ఎంపికలుంటాయని, ఆసక్తి గల క్రీడాకారులు శుక్రవారం ఉదయం 9గంటలకు రిపోర్ట్ చేయాలన్నారు. ఎంపికైన జట్టు ఈ నెల 9న ఆదిలాబాద్‌లో జరిగే జూనియర్ బాలికల ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారని తెలిపారు. మరిన్ని వివరాలకు 98857 89008, 9989484657 మొబైల్ నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

మద్దూరు ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల విరాళం

మద్దూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : మద్దూరు మండల కేంద్రంలోని నిజాం నాటి ఉన్నత పాఠశాల అభివృద్ధికి 1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రూ.19,500ల విరాళాన్ని బుధవారం హెచ్ఎం చంద్రశేఖర్‌కు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ.. పాఠశాలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు దాతల సహాయంతో ముందుకెళుతున్నట్లు తెలిపారు.

రజకులను ఎస్సీలలో చేర్చాలి

సిద్దిపేట అర్బన్ జూలై 2 (ఆంధ్రజ్యోతి): చాకలి కమ్యూనిటీని ఎస్సీలో చేరుస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని రాష్ట్ర చాకలి ఎస్సీ సాధన సమితి సిద్దిపేట జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం సిద్దిపేట కలెక్టరేట్ కార్యాలయంలో చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి ఎ.మల్లేశం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర చాకలి ఎస్సీ సాధన సమితి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు సంతోష్, జిల్లా కార్యదర్శి కనకరాజు, సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు లింగస్వామి, ఉపాధ్యక్షుడు శ్యామ్, సహాయక కార్యదర్శులు నరేష్, రమేష్, డైరెక్టర్లు చంద్రం, అశోక్, కార్యవర్గ సభ్యులు యాదగిరి పాల్గొన్నారు.

ఘనంగా శాకంబరీ వేడుకలు



చేర్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): చేర్యాల పట్టణంలోని దుర్గమ్మ దేవాలయంలో నిర్వహిస్తున్న గ్రీష్మ నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని బుధవారం శాకంబరీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రకరకాల కూరగాయల మాలలను దుర్గమ్మకు అలంకరించి విశేష పూజలు జరిపారు. పెద్దసంఖ్యలో మహిళలు కుంకుమార్చన నిర్వహించారు.

హుస్నాబాద్‌లో భగవద్గీత ప్రచారం

హుస్నాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి) : రాబోయే గురు పౌర్ణమిని పురస్కరించుకొని హుస్నాబాద్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం హుజూరాబాద్ ద్వైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో భగవద్గీత, అనుబంధ గ్రంథాల గురించి ప్రచారం చేశారు. శ్రీకృష్ణుడిని మాత్రమే జగద్గురువుగా పూజించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సంతోష్, సతీష్ చారి, గోపికృష్ణలున్నారు.

మహిళా ఆర్థిక సంఘాలతో పేదరిక నిర్మూలన

మిరుదొడ్డి, జూలై2(ఆంధ్రజ్యోతి):పేదరికాన్ని నిర్మూలించడానికి మహిళా ఆర్థిక సంఘాలు ఎంతో దోహదం చేస్తాయని డీపీఎంలు ప్రకాష్, వాసుదేవ్ పేర్కొన్నారు. బుధవారం మిరుదొడ్డిలో మండల సమాఖ్యలో వీవోఏలతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఏపీఎం డాకయ్య, ప్రసాద్, యూనియన్ బ్యాంకు మేనేజర్ అర్జున్, సీసీలు తదితరులున్నారు.

కిక్ బాక్సింగ్‌లో ఆదర్శ పాఠశాల సత్తా

జగదేవ్‌పూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో మండల కేంద్రమైన జగదేవ్‌పూర్‌లోని ఆదర్శ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. జూన్ 28, 29 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్రస్థాయి కిక్‌బాక్సింగ్ చాంపియన్‌షిప్ అండర్ 46 కేజీల పాయింట్ ఫైటింగ్ విభాగంలో ఆర్.చందన(8వ తరగతి) సిల్వర్ మెడల్, అండర్ 32 కేజీల విభాగంలో బి. జోష్ణ(8వ తరగతి) సిల్వర్ మెడల్, అండర్ 50 కేజీల మ్యూజికల్ ఫామ్ విభాగంలో మధులత(ఇంటర్మీడియట్ సెకండియర్) గోల్డ్ మెడల్ సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కాట స్రీవరాజు తెలిపారు. మెడల్స్ సాధించిన విద్యార్థులను, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.

ఈ రోడ్డు సమస్యకు పరిష్కారమెన్నడో?

- అధ్వానంగా వర్గల్ తహసీల్ ఎదుట ప్రధాన రహదారి
- పెద్ద పెద్ద గుంతలు.. అదుపు తప్పితే అంతే..
- కుంటల్లోకి చేరే వరద నీరు పారేది ఈ రోడ్డు పైనుంచే..
- ఎన్నిమార్లు మరమ్మతులు చేసినా.. వారంలో యథాస్థితికి
- శాశ్వత పరిష్కారానికి స్థానికుల డిమాండ్



వర్గల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ప్రధానరోడ్డుపై పెద్ద గుంతల్లో నిలిచిన వరదనీరు



ధాన్యం బస్తాలను తరలిస్తూ ప్రధాన రహదారిపై గుంతలో అదుపుతప్పి పడిపోయిన ట్రాక్టర్ ట్రాలీ(ఫైల్)

వర్గల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వర్గల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వర్గల్ కేంద్రంలోని తహసీల్ కార్యాలయం ముందు నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ఉన్న ప్రధాన రహదారిపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. గుంతలను దాటుకుంటు వెళ్లాలంటే వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు.

అసలే గుంతల రోడ్డు..

చినుకు పడితే చాలు రోడ్డంతా బురదమయంతో పాటు గుంతల్లో నీళ్లు నిలుస్తున్నాయి. దీంతో గుంతలు పెద్దవో చిన్నవో తెలియక వాహనదారులు ప్రయాణించడంతో అవి అదుపు తప్పి కిందపడుతున్నాయి. ఇటీవలే ధాన్యం లోడుతో వస్తున్న ట్రాక్టర్ ట్రాలీ అదుపు తప్పి రోడ్డుపై బోల్తా పడటంతో పలువురికి గాయాలయ్యాయి. అసలే గుంతల రోడ్డు, దానికి తోడు వర్షం పడిందంటే చాలు గుంతలన్నీ జలమయమవుతాయి. వీటికి తోడు గ్రామ సమీపంలో ఉన్న నాగుల కుంట, లచ్చాయి కుంటల వరద నీరు వెళ్లేందుకు కాలువలు లేకపోవడంతో ఆ రెండు చెరువు కుంటల నీళ్లు ఇదే రోడ్డుపై నుంచి పారుతుంది. వర్షం పడగానే రోడ్డంతా జలమయమమే. ఎక్కడ గుంతలు ఉన్నయో తెలియని పరిస్థితి. పొరపాటున ఏదైనా వాహనం ముందుకు వెళ్లితే ప్రమాదం తప్పదు.

తాత్కాలిక మరమ్మతులు చేసినా..

వర్గల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు పూడ్చడానికి ఆర్ అండ్ బీ అధికారులతో పాటు స్థానిక గ్రామపంచాయతీ అధికారులు పలు మార్లు మరమ్మతులు చేయించారు. అయితే వారంలోపే తిరిగి పరిస్థితి యథావిధిగా తయారవుతుంది. రోడ్డుపై ప్రవహించే వరద నీరే ఇందుకు ప్రధాన కారణమని చెప్పవచ్చు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. అందుకోసం బీటీ రోడ్డును తొలగించి సీసీ రోడ్డు ఏర్పాటు చేసినట్లయితే వరదలను కొంతవరకు తట్టుకుని నిలిచే అవకాశముంటుందని స్థానికులు చెబుతున్నారు.

ముందుకు రాని కాంట్రాక్టర్లు

వర్గల్ మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చేందుకు ఎన్నిసార్లు మరమ్మతులు చేసినా వారంలోపే యథాస్థితికి చేరుకుంటోంది. ముఖ్యంగా గ్రామ సమీపంలో ఉన్న రెండు చెరువు కుంటల నుంచి వచ్చే వరద నీటికి వెళ్లే మార్గం లేక రోడ్డుపై పారడంతో కొట్టుకుపోతున్నది. ఎన్నిమార్లు మరమ్మతులు చేసినా ప్రయోజనం ఉండటంలేదు. తహసీల్దార్ కార్యాలయం ముందు నుంచి అంబేడ్కర్ చౌరస్తా వరకు ప్రభుత్వం టెండర్ వేసినప్పటికీ కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాలేదు.

- శ్రీనివాస్, ఆర్అండ్‌బీ డీఈ

ఎంపీ గారూ.. అభివృద్ధిపై చొరవ చూపరూ!

- నేడు చేర్యాలకు భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



చేర్యాల, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అపరిష్కృతంగా ఉన్న చేర్యాల ప్రాంత సమస్యల పరిష్కారానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చొరవతో తగిన చర్యలు తీసుకోవాలని ఈప్రాంత ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. చేర్యాల ప్రాంతప్రజలు రెవెన్యూ డివిజన్ పరంగా అష్ట కష్టాలు పడుతున్నారు. జనగామ అసెంబ్లీ ఎన్నికలలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని గెలిపిస్తే చేర్యాల రెవెన్యూ డివిజన్ చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారసభలో తెలిపినప్పటికీ ఆయన ఓటమి చెందడంతో అయోమయంలో పడిపోయారు. తదనంతరం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో సీఎం రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భువనగిరి ఎంపీస్థానంలో పోటీ చేయగా, ఆయన చేర్యాల ప్రాంతాభివృద్ధికి ఇతోధికంగా పాటుపడతారన్న నమ్మకంతో ప్రజలు మెజారిటీ కట్టబెట్టారు. దేశ రాజకీయాలతో పాటు రాష్ట్ర వ్యవహారాలలో కీలకంగా వ్యవహరిస్తుండటంతో చామలపై ఆశలు పెట్టుకున్నారు. ఈక్రమంలో ఏడాదిన్నర కావస్తున్నా రెవెన్యూ డివిజన్ విషయంలో స్పష్టత లేకపోవడంతో పాటు ప్రైవేటు వ్యాపారసంస్థల ప్రారంభోత్సవాలకోసం చేర్యాలకు పలుమార్లు వచ్చినా నిలిచిన అభివృద్ధిపనుల పూర్తికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఉసూరుమంటున్నారు. అంతేకాకుండా గత ప్రభుత్వంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులన్నీ అర్థాంతరంగా నిలిచిపోయాయి. ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ బిల్డింగ్, ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ భవనం, అంబేడ్కర్ భవనం, రైతు బజారు భవనం పనులు నిలిచిపోయాయి. ప్రభుత్వ ఆస్పత్రి భవనం పనులు పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. చేర్యాల ప్రాంత ప్రజల పెద్దదిక్కుగా మారిన ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులులేక ప్రసూతులతో పాటు అత్యవసర వైద్యసేవలు అందడం లేదు. పశువుల ఆస్పత్రికి స్థలం కేటాయించినా నిర్లక్ష్య వైఖరితో నిధులు వెనక్కి మళ్లిపోయి, ప్రభుత్వ పాఠశాల భవనంలో కొనసాగుతుంది. పెద్దచెరువు కట్ట సుందరీకరణ నిలిచిపోయింది. జాతీయ రహదారి విస్తరణ పనులు అస్తవ్యస్తంగా మారాయి. అలాగే కొమురవెల్లి, ధూళిమిట్ట కొత్త మండలాలలో కార్యాలయాలకు సొంతభవనాలు లేక పరిపాలన అస్తవ్యస్తంగా మారింది. తొలివిడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరుపత్రాలను అందించేందుకు గురువారం చేర్యాలకు వస్తున్న నేపథ్యంలో చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల అభివృద్ధితో పాటు ఆయా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఎంపీ చామల నేడు ఏ విధంగా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

డివిజన్ హామీని నెరవేర్చాకే అడుగుపెట్టాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్

ఎంపీగా గెలిపిస్తే ఆరునెలల్లో చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని ఇచ్చిన హామీని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి నెరవేర్చిన తరువాతే చేర్యాలలో అడుగుపెట్టాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యుడు కొంగరి వెంకట్‌మావో అన్నారు. బుధవారం చేర్యాల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెవెన్యూ డివిజన్ అంశాన్నిసెంటిమెంట్‌గా వాడుకుని ఎంపీగా గెలిచినా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తగదన్నారు. సమావేశంలో నాయకులు బండకింది అరుణ్, తాడూరి రవీందర్, రాళ్లబండి నాగరాజు, పోలోజు శ్రీహరి, బోయిన మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు





వర్గల్‌లో ఇంటి పనులను ప్రారంభిస్తున్న తూంకుంట నర్సారెడ్డి, దుబ్బాకలో భూమిపూజ చేస్తున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

గజ్వేల్/వర్గల్/దుబ్బాక/మిరుదొడ్డి/నంగునూరు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం జిల్లాలోని పలు గ్రామాల్లో స్థానిక అధికారులు, కార్యకర్తలతో ఇందిరమ్మ ఇళ్ల పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గజ్వేల్, వర్గల్, ములుగు మండలాల్లోని పలు గ్రామాల్లో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి స్థానిక అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గానికి మూడు వేల ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. కాగా గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్ల, వర్గల్ మండలంలోని వర్గల్, జబ్బాపూర్, మైలారం, తునికిఖాల్సా, ములుగు మండల పరిధిలోని ములుగు, క్షీరాసాగర్, అన్నాసాగర్, జప్తిసింగాయపల్లి, తునికిబొల్లారం, కొత్తూరు, బండమైలారం తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. దుబ్బాక మండలం అప్పనపల్లి, పెద్దగుండవెల్లి, తిమ్మాపూర్,పద్మనాభునిపల్లి, దుబ్బాక మున్సిపాలిటీలోని దుంపలపల్లి, చెల్లాపూర్, 1,13,14,15,16,17,18,19 వార్డుల్లో, అలాగే అక్బర్‌పేట-భూంపల్లి మండలం చౌదర్‌పల్లి, చిట్టాపూర్, బొప్పాపూర్, నగరం, భూంపల్లి, బేగంపేట, అల్మాస్‌పూర్ గ్రామాల్లో కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డిలబ్ధిదారులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నంగునూరు మండలం గట్ల మల్యాల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు టీపీసీసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ముగ్గులు పోసి పనులను ప్రారంభించారు.

పోలీస్ వాహనాల టైర్లు, బ్యాటరీల వేలం

సిద్దిపేట క్రైం, జూలై 2 (ఆంధ్రజ్యోతి):సిద్దిపేట జిల్లా పెద్ద కోడూరు గ్రామ శివారులో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీసు వాహనాలకు వాడిన టైర్లు, బ్యాటరీలు, వివిధ రకాలైన డ్యామేజ్ అయిన ఇతర వస్తువులు వేలంపాట గురించి పోలీస్ కమిషనర్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు సీపీ డాక్టర్ బి.అనురాధ తెలిపారు. కమిటీ చైర్మన్ ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, కమిటీ మెంబర్లు సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, ఎంటీవో ఆర్ఐ ధరణి కుమార్, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, లను నియమించినట్లు తెలిపారు.కమిటీ నిర్ణయించిన ధరలకు ఈ నెల 8న ఉదయం 9:30 గంటల నుంచి వేలం వేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్నవారు అదే రోజు ఉదయం 9 గంటలకు వేలం పాట ప్రదేశానికి వచ్చి పేర్లు నమోదు నమోదు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయంలో ఏమైనా సందేహాలు ఉంటే ఏఆర్ఎస్ఐ వెంకటేశం 9440504908, ఏ ఆర్ కానిస్టేబుల్ విజయ్ 9550936373, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ధరణి కుమార్ 8712667415 ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

ఉద్యాన పంటలపై రైతులకు శిక్షణ



రైతులకు శిక్షణ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు

ములుగు, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉద్యాన పంటలపై రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ములుగు మండలం తునికిబొల్లారం గ్రామంలో రైతు వేదికలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ సీఈవో మల్లేష్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మల్లేష్, ములుగు ఏడీఏ అనిల్, నేటఫిమ్ అగ్రోనీమిస్ట్ శ్రీ సుబ్బారావు, కోరమండల్ సీనియర్ మేనేజర్ ప్రసాద్ రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యాన పంటలు సాగు చేస్తే రైతులకు లాభసాటి ఉంటుందన్నారు. కార్యక్రమంలో జీడిమెట్ల ఆర్టికల్చర్ అధికారి జలందర్, ఉద్యానాధికారి సౌమ్య, మండల వ్యవసాయ అధికారి ప్రగతి, ఏఈవో పృథ్వీతో పాటు రైతులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

సిద్దిపేట అర్బన్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ చేపట్టిన రాష్ట్రవ్యాప్త 72 గంటల బంద్‌లో భాగంగా బుధవారం సిద్దిపేట జిల్లాలోని పలు ప్రైవేటు డిగ్రీ, పీజీ, బీఈడీ, ప్రొఫెషనల్ కాలేజీలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. తెరిచిన ఉన్న ఉస్మానియా యూనివర్సిటీ పీజీ సబ్ క్యాంపస్, ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలల్లో తరగతులను బహిష్కరించి కళాశాల ఎదుట విద్యార్థులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం సత్వరమే ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్స్ బకాయిలను చెల్లించాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నాయకులు శివకుమార్, బన్నీ, ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

డంప్‌యార్డును వినియోగంలోకి తెస్తాం

దుబ్బాక,జూలై2(ఆంధ్రజ్యోతి):డంపుయార్డును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెస్తామని దుబ్బాక మున్సిపల్ కమీషనర్ రమేష్‌కుమార్ అన్నారు. బుధవారం దుబ్బాక మున్సిపాలిటీలోని లచ్చపేటవార్డులో డంపుయార్డును, డీఆర్‌సీ సెంటర్‌ను సిబ్బందితో కలిసి పరిశీలించారు. డంపుయార్డులోని తడిపొడిచెత్తను సెగ్రిగేషన్ చేసేందుకు, వాటి ఎరువుల తయారీకి పారిశుధ్య కార్మికులను నియమిస్తామని తెలిపారు.

కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు



మద్దూరు: కస్తూర్బాలో విద్యార్థినుల మధ్యాహ్న భోజనం, పరిసరాలను పరిశీలిస్తున్న డీఏవో

మద్దూరు/మర్కుక్/రాయపోల్/మిరుదొడ్డి/దౌల్తాబాద్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలోని కేజీబీవీలు, వివిధ గురుకుల పాఠశాలల్లో బుధవారం ఆయా మండలాలకు చెందిన అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలిసి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా? పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై ఆరా తీశారు. మద్దూరు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మండల స్పెషలాఫీసర్, డీఏవో రాధిక ఆకస్మిక తనిఖీ చేశారు. వంట గదిని సందర్శించి భోజన తయారీని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్యం, వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వెంట తహసీల్దారు రహీం, ఎంపీడీవో రాంమోహన్, ఎంఈవో వరదరాజు, ఎస్‌వో స్వప్న, ఏఈవో కల్పన ఉన్నారు. అలాగే దూళిమిట్ట మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్పెషలాఫీసర్ లక్ష్మీకాంత్‌రెడ్డితో కల్సి తహసీల్దారు మధుసూదన్ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వీరరాజు, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు. మర్కుక్ మండలంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను ఫోర్ మెన్ కమిటీ ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. కమిటీలో మండల విద్యాధికారి వెంకట్‌రాములు, మండల ప్రత్యేకాధికారి సాగర్, మండల తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, ఎంపీడీవో అశోక్ ఉన్నారు. ఈ సందర్భంగా ఎస్‌వో భాగ్యలక్ష్మి పలు సమస్యలు, అవసరాలను లిఖితపూర్వకంగా ఫోర్ మెన్ కమిటీకి సమర్పించారు. రాయపోల్ కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని అధికారుల బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థినులు తమకు గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు విన్నవించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఎంఈవో సత్యనారాయణరెడ్డి, వైద్యాధికారి మహారాజు బల్లా, ఏవో నరేష్, రెవెన్యూ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ నాగరాజు, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ సుగంధలత పాల్గొన్నారు. మిరుదొడ్డి మండలం అల్వాల చెప్యాల చౌరస్తాలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను మండల ప్రత్యేకాధికారి గణేష్‌రామ్ వివిధ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేసి, విద్యార్థుల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంపీడీవో గణేష్‌రెడ్డి, ఎంఈవో ప్రవీణ్ బాబు, వైద్యాధికారి సమీనాసుల్తానా ఉన్నారు. దౌల్తాబాద్ మండలంలోని లింగరాజులపల్లి ఎంజేపీ బాలుర పాఠశాలను మండల స్పెషల్ అధికారి లింగస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, డాక్టర్ నాగరాజు, ప్రిన్సిపాల్ స్వప్న తదితరులు ఉన్నారు.



దౌల్తాబాద్:లింగరాజులపల్లి ఎంజేపీ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న అధికారులు

ఇల్లు రాలేదని దంపతుల నిరసన

- పురుగుల మందు డబ్బాతో జీపీ ఎదుట ఆందోళన



జీపీ వద్ద పురుగుల మందు డబ్బాతో బైఠాయించిన రమేష్ స్వప్న

జగదేవ్‌పూర్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): నిలువనీడ లేని తమకు ఇందిరమ్మ ఇల్లును అధికారులు మంజూరు చేయలేదనే ఆవేదనతో దంపతులు పురుగుల మందు డబ్బాతో గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపిన సంఘటన మండల పరిధిలోని చాట్లపల్లిలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన గంట స్వప్న రమేష్ దంపతులు బుధవారం గ్రామానికి వచ్చిన మండల అధికారుల ఎదుట ఇల్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొదటి జాబితాలో పేరున్నా ఇల్లు ఇవ్వకపోగా, రెండో జాబితాలో తన పేరు కూడా లేకపోవడంతో గ్రామానికి వచ్చిన అధికారుల బృందాన్ని నిలదీశారు. తమకు ఇల్లు మంజూరు చేయాలని లేనిపక్షంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడుతామని హెచ్చరించారు. పోలీసులు జోక్యం చేసుకుని దంపతులను సముదాయించారు. రెండో విడతలో ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. మంజూరైన ఇళ్లకు ముగ్గు పోయకుండానే అధికారులు వెళ్లిపోయారు.

నిందితుడిపై అరెస్టు వారెంట్ జారీ

బెజ్జంకి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఐపీసీలోని పలు సెక్షన్ల కింద నిందితుడిగా ఉన్న వ్యక్తి కోర్టుకు హాజరు కానందున అరెస్ట్ వారెంట్ జారీ అయినట్లు ఎస్ఐ తిరుపతిరెడ్డి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన కల్లూరి శ్రవణ్ ఎస్సీ ఎస్టీ, పోక్సో యాక్ట్ ఇతర ఐపీసీ సెక్షన్లలో నిందితుడుగా ఉండి కోర్టుకు హాజరు కానందున సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి నిందితుడిపై అరెస్ట్ వారెంట్ జారీ చేసినట్లు ఎస్ఐ వివరించారు. నిందితుడు ఈ నెల 7న ఉదయం సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి కోర్టులో హాజరు కావాలని లేదా అతడి స్థిర చరాస్తులను అటాచ్‌మెంట్ చేసేందుకు తదుపరి చర్యలను కోర్టు ద్వారా తీసుకోనున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన



గజ్వేల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐలు

గజ్వేల్/కోహెడ/బెజ్జంకి, జూలై 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాల్లోని పలు విద్యాసంస్థల్లో బుధవారం విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి వలన కలిగే దుష్ప్రభావాలు, ఈవ్‌టీజింగ్, ట్రాఫిక్ రూల్స్ తదితర అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ సైదా, ట్రాఫిక్ సీఐ మురళి మాట్లాడుతూ.. పిల్లలు బాగుపడితేనే తల్లిదండ్రులకు ఆనందమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, అధ్యాపకులు, షీటీమ్ బృందం తదితరులున్నారు. కోహెడ మండలంలోని నాగ సముద్రాల మోడల్ స్కూల్లో విద్యార్థులకు నూతన చట్టాలపై హుస్నాబాద్ ఏసీపీ ఎస్ సదానందం ఎస్ఐ అభిలాష్‌తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బెజ్జంకి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఏఎస్ఐ శంకర్‌రావు ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాల పై అవగాహన కల్పించారు.

రోశయ్య విగ్రహావిష్కరణపై ఆర్యవైశ్య మహాసభ హర్షం

సిద్దిపేట కల్చరల్, జూలై 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. రోశయ్య పదహారుసార్లు ఆర్థిక మంత్రిగా బడ్జెట్ ప్రవేశ పెట్టి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. అదేవిధంగా ఆయన విగ్రహాన్ని లక్డీకాపూల్ వద్ద ఈ నెల 4న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం పట్ల హర్షం ప్రకటిస్తు రాష్ట్ర ప్రభుత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు తణుకు ఆంజనేయులు, జిల్లా మాజీ అధ్యక్షుడు కాసం నవీన్ కుమార్, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు యాసాల వెంకట్ లింగం, జిల్లా వ్యవస్థాపక కన్వీనర్ మంచాల శ్రీనివాస్ జిల్లాలోని ఆర్యవైశ్య మహాసభ నాయకులు పాల్గొన్నారు.

ఖర్గే సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అసదుద్దీన్, పక్కన పూజల హరికృష్ణ

సిద్దిపేట ఆంధ్రజ్యోతి, జూలై 2: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే ఖర్గే సభకు సిద్దిపేట నియోజవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అసదుద్దీన్, కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ పేర్కొన్నారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్యకర్తల, నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అసదుద్దీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మధ్యాహ్నం 3 గంటలకు సభ ప్రారంభమవుతుందని, కావున నియోజవర్గం నుంచి ఉదయం 11 గంటలకు సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వద్దకు నాయకులు, కార్యకర్తలు చేరుకోవాలన్నారు.

కాంగ్రెస్‌ది చేతల ప్రభుత్వం

గజ్వేల్, జూలై 2(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి నవాబ్ ముజాయిద్ ఆలంఖాన్ స్పష్టం చేశారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ పరిధిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత కార్యకర్తల సమావేశాన్ని బుధవారం నిర్వహించగా, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అనగాని దయాకర్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డితో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలోపే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈ నెల 4న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మల్లికార్జున ఖర్గే సభను జయప్రదం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

మూడు మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలి

కోహెడ, జూలై 2 (ఆంధ్రజ్యోతి): కోహెడ, హుస్నాబాద్, అక్కనపేట మండలాలను తిరిగి కరీంనగర్ జిల్లాలో కలపకపోతే హుస్నాబాద్ ప్రాంతం శాశ్వతంగా కరీంనగర్‌కు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఖమ్మం వెంకటేశం చెప్పారు. బుధవారం కోహెడలో ఆయన విలేకరుల సమావేశంలో బీజేపీ నాయకులతో కలిసి మాట్లాడారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన నేపథ్యంలో కేంద్రానికి భౌగోళిక సరిహద్దులు పంపించకముందే మూడు మండలాలను కరీంనగర్ జిల్లాలో కలపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హుస్నాబాద్ ప్రాంతాన్ని కరీంనగర్ జిల్లాలో కలిపే బాధ్యత నాది అని మంత్రి ఎన్నికల్లో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కరీంనగర్‌లో ఈ మూడు మండలాలను కలుపుతారా? లేక దూరం చేస్తారా అనే విషయాన్ని మంత్రి తేల్చాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం త్వరగా నిర్ణయం తీసుకోకపోతే వారం రోజుల్లో బీజేపీ ఆధ్వర్యంలో కార్యాచరణ చేపడతామని, అన్ని పార్టీల మద్దతుతో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధక్షులు జాలిగం రమేష్, పిల్లి నర్సయ్య, మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి తదితరులున్నారు.